



# కలిసొచ్చిన అదృష్టం

## ఎస్వీ. కృష్ణజయంతి

"ట్రింగ్గ్గ్గ్గ్...."

కాలింగ్ బెల్ నొక్కాను.

వెంటనే తలుపు తెరుచుకుంది

అతడు మా కోసమే ఎదురు చూస్తున్నట్టుంది. తలుపు తీసి 'రండి' అంటూ మాకు దారిచ్చాడు. సులోచన, నేను లోపలికి అడుగుపెట్టగానే మా వెనుకే తలుపు వేసేశాడు.

ఇల్లంతా ఓసారి పరికించి చూశాను. 'గెస్ట్ హౌస్' అంటే ఎలా ఉంటుందో అనుకున్నా గానీ..... చాలా 'క్లాస్'గానే ఉంది. విశాలమైన హాలు, దాని నానుకునే బెడ్‌రూమ్, హాలులోంచి పైకెళ్ళడానికి మెట్లూ వున్నాయి. హాలు మధ్యలో ఖరీదైన సోఫా సెట్టూ, టీపాయి, ఆ పక్కనే టెలిఫోనూ వున్నాయి. గోడలకు అందమైన పెయింటింగ్స్ అలంకరించి వున్నాయి. హాల్లోని ప్రతి వస్తువూ ఖరీదులో తమ గొప్పదనాన్ని చెప్పకనే చెబుతున్నాయి. మొత్తానికి డబ్బుంటూ ఉంటే ఎంత బాగా అనుభవించొచ్చో మచ్చుకి ఆ గదిని చూస్తే అర్థమౌతుంది.

'అలా నిలబడిపోయారే..... రండి! కూర్చోండి!'

అతడి మాటలకి మేము ఈ లోకంలోకొచ్చి సోఫా వైపు నడిచాం. మేం కూర్చున్నాక అతడు మా ఎదురుగా వచ్చి కూర్చున్నాడు.

కొన్ని సెకన్లు ఎవరమూ మాట్లాడుకోలేదు. గోడకున్న గడియారం చేస్తున్న శబ్దం స్పష్టంగా వినిపిస్తోంది.

"చెప్పండి.... ఏం తీసుకుంటారు? వేడి వేడిగా అయితే కాఫీ వుంది...."

సులోచన తన పవిట కొంగును భుజాల మీదుగా కప్పుకుంటూండగా అతడు చూపులు అటు నుంచి నావైపు సారిస్తూ అన్నాడు.

"ఇప్పుడెందుకు సర్ - అవన్నీ? అనవసరంగా మీకు శ్రమ!" అతడిని ఇబ్బంది పెట్టడం ఇష్టం లేనట్టుగా అన్నాను.

"నో! నో....! ఇందులో శ్రమేం ఉంది? మీరు రాకముందే వాచ్‌మేన్ ఫ్లాస్క్ నిండా కాఫీ, రాత్రి డిన్నర్‌కి హోటల్ నుంచి కేరియర్ కూడా తెచ్చి పెట్టి వెళ్ళాడు. అఫ్‌కోర్స్..... నేనే సెకండ్ షో సినిమాకు పంపించాను" అంటూ తనే కాఫీ కలిపి నాకూ, సులోచనకూ ఇచ్చాడు.

అయితే - అన్ని ఏర్పాట్లతో 'సి....ద్ధం....గా' వున్నాడన్నమాట!

చలిలో వచ్చినందుకేమో.... వేడి వేడి కాఫీ గొంతులోంచి జారుతుంటే ఒంట్లో వెచ్చదనం రాజుకుంటోంది. తల తిప్పి సులోచన వంక చూశాను. తలొంచుకుని నెమ్మదిగా కాఫీ సిప్ చేస్తోంది.

ఎదురుగా కూర్చున్న అతడి కేసి ఓరగా చూశాను. నన్ను గమనించినట్టు లేదు. సులోచన వైపే తదేకంగా చూస్తున్నాడు. అతడి కళ్ళల్లో 'ఆ....క.....లి' స్పష్టంగా కనిపిస్తోంది.


నేను కాఫీ తాగడం పూర్తి చేసి కప్పుని టీపాయ్ మీద పెడ్తుండగా ఆ చప్పుడుకి అతడు తేరుకొని నా వంక చూసి కాస్త ఇబ్బందిగా కదిలి "చెప్పండి" అన్నాడు. సోఫాలో వెనక్కి వాలి రిలాక్స్‌డ్‌గా కూర్చుంటూ, బహుశా: ఏం మాట్లాడాలో అతడికీ తెలీనట్టుంది. అయినా పిచ్చాపాటీ మాట్లాడుకునే సందర్భమా ఇది?

"మరి నేను వెళ్ళొస్తాను సర్!" అన్నాను.

## అలా పోల్చద్దు

**అ**భిషేక్ బచ్చన్ జీవితంలో తన తండ్రి సాధించిన ఇమేజ్ పెద్ద ప్రతిబంధకమయ్యింది. తన నటనని అంతా తండ్రి నటనతోనో... తండ్రి స్టయిల్‌తోనో పోలిస్తే...! ప్రమాదం!

బాలీవుడ్ చలనచిత్ర చరిత్రలో అమితాబ్‌లు ఇద్దరు ఉండరు. ఒక్కరే ఉంటారు. అలాగే అభిషేక్ బచన్లూ ఇద్దరుండరు. ఒక్కరే ఉంటారు... దయచేసి అలా పోల్చకండి! ఎవరి ఇందుద్యువాలిటీ వారిది! అంటాడు. దీన్నే అంటారు ఆడ లేక మద్దెల.... అని.



అక్కడ నేనింకా ఎక్కువ సేపు ఉండటం భావ్యం కాదనిపించింది.

"అప్పుడే వెళ్తారా? కాసేపుండండి" అన్నాడు.

ఆ మాటలు అతడు మనస్ఫూర్తిగా అనలేదని చాలా తేలిగ్గా తెలుస్తోంది.

"లేదండీ.... వెళ్తాను" అంటూ లేచాను.

అతడూ లేచాడు. నన్ను సాగనంపడానికి.

బయల్దేరబోతూ సులోచన వంక చూశాను. భుజాల నిండుగా కొంగు కప్పుకొని సోఫాలో కూర్చుంది. తన చేతుల్ని నా చేతుల్లోకి తీసుకుని అనునయంగా అన్నానామెతో "రేపు ఉదయమే వచ్చి తీసుకెళ్తాను సరేనా."

తలెత్తకుండానే బుద్ధిగా తలూపింది.

నేను బయల్దేరాను.

కూడా తనూ వచ్చాడు గుమ్మం దాకా. వెళ్ళే ముందు మనస్ఫూర్తిగా చెప్పాను 'గుడ్ నైట్ సర్'

బయటకు వచ్చేసరికి చల్లని గాలి రివ్వున తగిలింది ముఖానికి. జేబులోంచి సిగరెట్ తీసి వెలిగించాను. గుండె నిండా రెండు దమ్ములు లాగి స్కూటర్ స్టార్ట్ చేసి ఇంటివైపు బయల్దేరాను.

శీతాకాలం కాబట్టి ఎంత నెమ్మదిగా డ్రైవ్ చేస్తున్నా ఎదురుగాలికి ఒంట్లో చలి పుడుతోంది. క్షణకాలం పాటు అతడిపై నాకు అసూయ కలిగింది. నేనిలా చలిలో ఒంటరిగా వెళ్తోంటే.... అతడు మాత్రం జంటగా.... బహుశా ఈ పాటికి సులోచన కౌగిట్లో వెచ్చగా.....! వారం రోజుల క్రితం ఆఫీసులో జరిగిన సంఘటన గుర్తొచ్చింది నాకు.

"మే ఐ కమిన్ సర్!" .

మేనేజర్ రూమ్ తలుపు కొద్దిగా తెరిచి అన్నాను.

"ఎస్ కమిన్"

"రమ్మన్నారట!" వెళ్ళి కూర్చున్నాక అడిగాను.

"ఔను"

కాసేపు అతడేమీ మాట్లాడలేదు. ఏదో ఆలోచిస్తూ ఉండిపోయాడు. ఆ తర్వాత ఒక నిర్ణయానికొచ్చినట్టుగా ఇంటర్‌కమ్ నొక్కి అటెండర్‌ని పిల్చి 'కొద్ది సేపటి వరకూ లోపలికెవర్నీ పంపించవొద్దు" అని, నా వైపు తిరిగి చెప్పసాగాడు.

"..... నాకు ప్రమోషన్‌పై హెడ్డాఫీసుకి ట్రాన్స్‌ఫరైందని మీకు తెలుసు. వచ్చేవారమే ముంబాయ్ వెళ్ళిపోతున్నాను. ఇంతకంటే ముఖ్యమైన విషయమేమిటంటే, నేను వెళ్ళడం వల్ల ఖాళీ అయ్యే నా పోస్ట్‌కి మీకు పోటీగా సుందరావు కూడా వున్నాడు. ఈ విషయం మీకు తెలిసే వుంటుంది..... సో.... వెళ్ళే ముందు మీ ఇద్దరిలో నేను ఎవర్ని సజెస్ట్ చేస్తానో అతడే నా తర్వాత ఈ బ్రాంచ్‌కి మేనేజర్ అవుతాడు. వెంటనే సజెస్ట్ చేస్తూ లెటర్ పంపమని ఎం.డి. గారి నుంచి ఆర్డర్ కూడా వచ్చింది చూడండి." అంటూ టేబుల్ సొరుగులోంచి ఓ కవర్ తీసి నా కందించాడు.

నిజమే! అతడు చెప్పింది అక్షరాలా నిజం. అంతకు మించి మేనేజర్ పోస్ట్‌కి నాకు పోటీగా నా కొలీగ్ సుందరరావు కూడా రంగంలో ఉన్నాడన్న సంగతి మరింత నిజం. అయితే.... మా ఇద్దరిలో మా మేనేజర్ ఎవర్ని రికమెండ్ చేయబోతున్నాడో ఆఖరి నిమిషం వరకూ రహస్యంగా ఉంచాల్సిన విషయం! అలాంటిది ముందుగా నాతో డిస్కస్ చేస్తున్నాడంటే ఒకవేళ 'లంచం' అడగబోతున్నాడా?

'చెప్పండి సర్!' కవరుని అతడికి తిరిగి ఇచ్చి వేస్తూ అన్నాను. దాన్నందుకుని సొరుగులో పడేసి సీట్లోంచి కాస్త ముందుకు జరిగి కూర్చుంటూ నెమ్మదిగా అన్నాడు.

"సో.... ఇక డైరక్టుగా విషయానికొస్తాను. మీ ఇద్దరిలో ఎవరు నాకెక్కువ సంతోషాన్ని కలిగిస్తారో వాళ్ళని రికమెండ్ చేయాలనుకుంటున్నాను. నా భావం మీకర్థమైందనుకుంటాను...."

ఇందులో అర్థం కాకపోవడానికి ఏముంది? నేరుగా లంచమే అడుగుతున్నాడు. సందేహం లేదు. ఇక ముసుగులో గుద్దులాట అనవసరం. నేను కూడా ఓపెన్‌గా మాట్లాడటం మంచిది.

"చెప్పండి సర్! ఎంత ఇచ్చుకోమంటారు?" అన్నాను.

"ఎంత ఏంటి? డబ్బు గురించా మీరు మాట్లాడుతోంది?"

ఔనన్నట్టుగా తలూపాను.

"నాకు డబ్బెందుకండీ! మేనేజర్‌గా ఉన్న ఈ కొద్ది కాలంలోనే చాలా సంపాదించాను. భవిష్యత్తులో ఇంకా సంపాదించగలను. నాక్కావలసింది డబ్బు కాదు" నవ్వుతూ అన్నాడు.

"డబ్బు కాదా? మరింకేంటి సర్!" ఆశ్చర్యంగా అడిగాను.

"నేనడిగింది ఇస్తారా?" అతడి ముఖంలో నవ్వు మాయమైంది.

"చెప్పండి సర్! నేనేమి ఇవ్వగలను?"

కొన్ని సెకన్ల మౌనం తర్వాత సూటిగా నన్నే చూస్తూ అన్నాడు.


"మీ భా....ర్య!"

నాకర్థం కాలేదు. నాకు అర్థం కాలేదన్న విషయం అతనికి అర్థమైనట్టుంది. ఇంకాస్త స్పష్టంగా చెప్పాడు.

"ఒక రాత్రికి మీ భార్య కావాలి"

అతడేమన్నాడో నాకు అర్థమౌతున్నకొద్దీ కోపంతో జేవురిస్తున్న నా ముఖంలోని భావాలు గమనిస్తూ మృదువుగా చెప్పసాగాడు.

"సారీ.... మీకు కోపం రావటం సహజమే. కానీ స్థిమితంగా ఆలోచించండి నా వల్ల మీకొక ప్రయోజనం కలుగుతున్నప్పుడు నేను కూడా మీ నుంచి ఏదైనా ఆశించడంలో తప్పు లేదుగా! అఫ్‌కోర్స్! నేను ఆశించింది అంత సులభంగా జీర్ణం చేసుకోవడం మీకు సాధ్యం కాదని నాకూ తెలుసనుకోండి. అయితే..... జీవితంలో ఒక మెట్టు ఎదిగే అవకాశం వస్తున్నపుడు 'ఒక్క రాత్రి'ని మర్చిపోగలగడం అసాధ్యమేమీ కాదు. మీకు తెలీకుండా మీ జీవితంలో ఒక రాత్రి గడిచిపోయిందనుకోండి. అంతే..... సింపుల్! ఆ తర్వాత మీరు ఈ బ్రాంచ్‌కి మేనేజరౌతారు. మీ భార్యతో హాయిగా ఉంటారు. నేను కూడా సంతోషంగా వెళ్ళిపోతాను. నిజానికి నేను లంచంగా డబ్బే అడిగేవాణ్ణి. కానీ..... ఆ రోజు హోటల్‌లో మీతో పాటు మీ ఆవిడ్ని చూసిన క్షణమే నా మనసు



## పెద్దల తలనొప్పి

నిన్నటి వరకు అభిషేకబచ్చన్‌తో మాట్లాడవద్దని షరతులు విధించిన కుటుంబ పెద్దలు ఇప్పుడు గోవిందా, సునీల్‌తో మాట్లాడొద్దంటున్నారు. మాట్లాడ్డం నేరమా? అని ఎదురుతిరిగితే!"

మన కుటుంబంలో ఎవరికీ 'నటిగా' నిన్ను చూడ్డం ఇష్టం లేకపోయినా... నీ నిర్ణయాన్ని గౌరవించాం. ఇపుడు మా మాటని నువ్వు గౌరవించి తీరాలి అంటున్నారు. ఇదెక్కడి తలనొప్పిరా బాబూ!" అంటూ తల పట్టుక్కూర్చుంది కరిష్మా!.

చలించిపోయింది. కనీసం ఒక్క రాత్రయినా ఆమెతో గడిపితే చాలనిపించింది."

రంగులు మారుతున్న నా ముఖంలోకి చూస్తూ కొంచెం ఆగాడు.

నాలో ఆవేశం తగ్గి ఆలోచన మొదలైందని తెలిసిందేమో.... మళ్ళీ చెప్పసాగాడు.

"మీరిప్పుడే సమాధానం చెప్పనక్కరలేదు. ఇంటికెళ్ళి నిదానంగా ఆలోచించి రేపటిలోగా చెప్పండి. వివేకంతో ఓ మంచి నిర్ణయం తీసుకోండి. లేదా మీకు బదులు ఆ సుందరరావు మేనేజరౌతాడు."

నేనేం మాట్లాడలేదు. చాలాసేపు మౌనంగా ఉండిపోయాను. నా మనసులో ఎన్నో ఆలోచనలు. అతడు నా 'పరిస్థితి' గమనించినట్టున్నాడు.

"మీరిక వెళ్ళొచ్చు. మీ నిర్ణయమేంటో రేపటిలోగా తెలియజేయండి. మేనేజర్ అయ్యే అవకాశాన్ని మీరు వదులుకోరని ఆశిస్తాను" అన్నాడు.

నేను వచ్చి నా సీట్లో కూలబడ్డాను. ఇక ఆఫీసు పనిపై దృష్టి నిలవలేదు. అతడి మాటలే చెవుల్లో గింగురుమంటున్నాయ్.

'ఆ రోజు హోటల్‌లో మీతో పాటు మీ ఆవిడ్ని చూసిన క్షణమే నా మనసు చలించిపోయింది. కనీసం ఒక్క రాత్రయినా ఆమెతో గడిపితే చాలనిపించింది...."

కాబట్టి అతడు తన కొచ్చిన ఈ అవకాశాన్ని 'స....రి....గ్గా' ఉపయోగించుకుంటున్నాడన్నమాట.

ఆ రోజు, అంటే దాదాపు నెల రోజుల క్రితమనుకుంటాను. హోటల్ తాజ్‌లో నేనూ, సులోచనా రూమ్‌లోంచి బయటకు వస్తుండగా కారిడార్‌లో మా మేనేజర్ కనిపించేసరికి ఒక్కసారిగా కంగారు పడ్డాను. వెంటనే తేరుకుని విష్ చేశాను.

"ఏవిటీ? ఇక్కడున్నారు? మీరీ రోజు ఆఫీస్‌కి లీవ్ లెటర్ పంపిస్తే మీ ఒంట్లో బాలేదనుకున్నాను" అన్నాడు. నన్నూ, సులోచనను అనుమానంగా చూస్తూ.

నేను ఇబ్బందిగా మొఖం పెట్టి, "అబ్బే. అలాంటిదేమీ లేద్సార్! మాలాంటి మధ్య తరగతి కుటుంబాల్లో భార్యా భర్తలకి ఇంట్లో ఏకాంతం దొరకదు. అందుకే మిసెస్‌తో కలిసి ఇలా వచ్చాను..." అన్నాను అతని అనుమానాన్ని తీరుస్తున్నట్టుగా!

అతడి ముఖం ప్రసన్నమైంది.

"ఓకే...! ఓకే.....! ఐకెన్ అండర్‌స్టాండ్. కాన్ఫరెన్స్ హాల్లో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ జరుగుతోంది. నేను వెళ్ళొస్తాను. హావ్ ఎ నైస్ టైమ్!" అంటూ వెళ్ళిపోయాడు.

ఆ రోజు నాతో మాట్లాడుతూ సులోచన వంక అతడు చూసిన చూపులకి అర్థం నాకీనాడు బోధపడింది.

చాలా ఆలోచించాను. సులోచనతో కలసి 'మా....ట్లా....డా....ను.' గడువు దాటకముందే అతడికి నా నిర్ణయాన్ని తెలియజేశాను. అతడు వెళ్ళబోయే ముందు రోజు అంటే ఈ రోజు 'కార్యక్రమం' నిర్ణయించాం. నాకు ప్రమోషన్ రికమెండ్ చేస్తూ మా మేనేజర్‌తో ఈ రాత్రి సంతకం చేయిస్తుంది సులోచన. రేపు ఉదయమే అతడు ముంబయ్ వెళ్ళిపోతాడు. రాత్రి హాయిగా నిద్రపట్టింది నాకు.

మర్నాడు ఉదయాన్నే లేచి తయారై సులోచనని తీసుకురావడానికి బయల్దేరుతుండగా "కంగ్రాట్స్ బావా!" అంటూ పూర్చుంచి మా బావమరిది వచ్చాడు.

"ఏంట్రా - ఉత్తరం ముక్కయినా లేకుండా ఇలా ఊడి పడ్డావేమిటి?" అన్నాను ఆశ్చర్యపోతూ.

"నిన్ను సర్‌ప్రైజ్ చేద్దామని! నీకో గుడ్ న్యూస్ బావా! నువ్వు తండ్రి వయ్యావు. నిన్న సాయంత్రమే అక్కకి పండంటి మగపిల్లాడు పుట్టాడు. తల్లీ, బిడ్డా క్షేమంగా ఉన్నారు" అంటూ చెప్పసాగాడు.

నేను ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బయ్యాను. అదృష్టమంటే ఇదేనేమో వరుసగా నాకు మంచే జరుగుతోంది. అన్నీ కలసి వస్తున్నాయి.

"ఒరేయ్! నేనిప్పుడే ఓ అరగంటలో వచ్చేస్తాను. నువ్వు స్నానం వగైరాలు ముగించి రెడీగా ఉండు. ఇద్దరం కలసి తర్వాతి ట్రైన్‌కి ఊరెళ్దాం" అని వాడితో చెప్పి స్కూటర్ స్టార్ట్ చేశాను. గెస్ట్ హౌస్ నుంచి సులోచనని పికప్ చేసుకుని వాళ్ళ 'ఏ...రి...యా...'లో డ్రాప్ చేసి రావటానికి!! ❋

## "బరి" తెగింపా?

ఈమధ్య రవీనా మాటల్లో వేదాంత ధోరణి కనిపిస్తుంది. సినిమా నటిజీవితం, గాజుపాత్రలో కదలాడే బంగారు చేపపిల్లలాంటిది. అది చూడ్డానికి ఎంతో ముచ్చటగా ఉంది. బయటికి తీస్తే బతకదు. లోపలవుంచితే దానికి అదే ప్రపంచం. స్వేచ్ఛని కోల్పోతుంది. నా దృష్టిలో సినిమా నటిని చాలా తక్కువ భావంతో చూస్తున్నారు. సినిమా నటి షార్టు... టీషర్టు వేసుకుంటే కళ్ళు పెద్దవి చేసి చూస్తారు. అదే ఏ పక్కింటి అమ్మాయో సేమ్ డ్రెస్ వేసుకుంటే, తెగ ముచ్చట పడిపోతారు. సినిమా నటికి ఒక న్యాయం? మరొకరికి ఇంకో న్యాయమా? సొసైటీ గర్ల్స్ చేస్తే తెగింపు? సినిమా నటి చేస్తే బరితెగింపా?

